www.eenadupratibha.net

# Board of Intermediate Education (AP)

Held on 12-03-2020

# 132

**II**

Total No. of Questions – 21

Total No. of Printed Pages - 2

Regd. No.

## Part - III
## ZOOLOGY, Paper – I
### (Telugu Version)

Time : 3 Hours] [Max. Marks : 60

గమనిక : ఈ క్రింద సూచనలను జాగ్రత్తగా చదవండి.

(1) విభాగము – 'A' లోని అన్ని ప్రశ్నలకు, విభాగం – 'B' లోని ఆరు ప్రశ్నలకు, విభాగం – 'C' లోని రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానములు వ్రాయవలెను.

(2) విభాగము – 'A' లోని ప్రశ్నల సంఖ్య 1 నుండి 10 వరకు "అతి స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానములు 5 పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు. ఈ సమాధానములు ఒకేచోట వరుస క్రమములో వ్రాయవలెను.

(3) విభాగము – 'B' లోని ప్రశ్నల సంఖ్య 11 నుండి 18 వరకు "స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానము 20 పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు నాలుగు మార్కులు.

(4) విభాగము – 'C' లోని ప్రశ్నల సంఖ్య 19 నుండి 21 వరకు "దీర్ఘ" సమాధాన ప్రశ్నలు. ప్రతి సమాధానము 60 పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు ఎనిమిది మార్కులు.

(5) విభాగము – 'B' మరియు విభాగము – 'C' ల లోని ప్రశ్నలకు అవసరమైన చోట పటములు గీసి, భాగములు పేర్కొనవలెను.

### విభాగము – A $10 \times 2 = 20$

సూచన : ఈ క్రింది అన్ని ప్రశ్నలకు 5 పంక్తులలో సమాధానం వ్రాయండి.

1. IUCN ను విపులీకరించండి. అంతరించిపోతున్న జాతుల పట్టికను ఏ పుస్తకంలో ఇచ్చారు ?

2. నాళంలో నాళం వ్యవస్థీకరణ మొట్టమొదట ఏ జంతువులలో కనిపించింది ? వాటి శరీరకుహరం పేరు తెలపండి.



www.eenadupratibha.net

www.eenadupratibha.net

3. అత్యంత బలమైన మృదులాస్థి ఏది ? మానవుని శరీరంలో ఏ భాగాలలో ఇది కనిపిస్తుంది ?

4. హృదయ కండరం ఎక్కువ గ్లాని నిరోధకం నిరూపించండి.

5. నిడేరియన్లలోని రెండు ముఖ్యమైన దేహ రూపాలు ఏవి ? వాటి ప్రధాన విధులు తెలపండి.

6. నాలుగు పిండ బాహ్యత్వచాల పేర్లు తెలపండి.

7. కశాభానికి, శైలికకు మధ్య రెండు భేదాలు రాయండి.

8. అలైంగిక ప్రత్యుత్పత్తి విధానం ద్వారా ఏర్పడిన పిల్ల జీవులను క్లోన్ అని ఎందుకు అంటారు ?

9. పరాన్నజీవ కాస్ట్రేషన్ అంటే ఏమిటి ? ఉదాహరణ రాయండి.

10. జీవావర్ధనం అంటే ఏమిటి ?

### విభాగము – B $6 \times 4 = 24$

సూచన : ఈ క్రింది వాటిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు 20 పంక్తులలో సమాధానములు వ్రాయుము.

11. జాతిని నిర్వచించండి. జాతి భావనలను వివరించండి.

12. మూడు రకాల మృదులాస్థులను వివరించండి.

13. పాలికీట్‌లు ప్రదర్శించే ముఖ్య లక్షణాలు ఏమిటి ?

14. కార్డేట్‌లలో నాలుగు ముఖ్య లక్షణాలు పేర్కొని ప్రతిదాని ముఖ్య విధిని తెలపండి.

15. మిథ్యాపాదాల గురించి ఒక వ్యాఖ్య రాయండి.

16. హైపర్ ట్రోఫీ మరియు హైపర్ ప్లాసియాల మధ్య భేదాలను ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి.

17. బొద్దింక లాలాజల పరికరపు చక్కని పటాన్ని గీసి, భాగాలను గుర్తించండి.

18. గ్రీష్మకాల స్తరీభవనం అంటే ఏమిటో వివరించండి.

### విభాగము – C $2 \times 8 = 16$

సూచన : ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానములను 60 పంక్తులతో వ్రాయుము.

19. దోమలో ప్లాస్మోడియం వైవాక్స్ జీవిత చక్రాన్ని పటం సహాయంతో వివరించండి.

20. బొద్దింక జీర్ణ వ్యవస్థను భాగాలు గుర్తించిన చక్కని పటం సహాయంతో వర్ణించండి.

21. (A) స్ట్రాటో స్పియర్‌లో ఓజోన్ క్షీణత వల్ల వచ్చే దుష్ప్రభావాలు ఏమిటి ?

(B) హరితగృహ ప్రభావం గురించి రాయండి.



www.eenadupratibha.net